REGD. NO. A. 18 విడిప్రతి 0-20 న. పై. శుక్రవారం 7-12-62

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 34 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 49

పరాక్రమవంతులైన మన జవాన్లకోసం
పొదుపుచేయండి
నేషనల్ డిఫెన్స్ సర్టిఫికేట్లలో
మదుపు పెట్టండి

## హైదరాబాదు లేఖ

* మద్యనిషేధం రద్దుకానున్నట్లేనా?
* సంజీవయ్యపై రాష్ట్రకాంగ్రెస్ ఫిర్యాదు
* ఆర్. టి. సి. కి శ్రీ కళారి నియామకం

మద్యనిషేధం రద్దుజేయాలనే ఆలోచన ప్రతిపక్షాల వైపునుండేగాక, కాంగ్రెస్ పక్షంలోనుండికూడా పైకివచ్చింది.

సోమవారం 3 తేదీ జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశంలో అన్ని విషయాలకంటె ప్రధానంగా దేశరక్షణకృషికి నిధిసేకరణ సమస్య చర్చకు వచ్చిందట. విరాళాలు సేకరించటంలో మన రాష్ట్రం వెనకపడిందనే అపవాదును పోగొట్టుకునేందుకు ముఖ్యమంత్రి కంకణబద్ధులయ్యారు. ఈ నెలాఖరులోగా రక్షణనిధికి కోటిరూపాయలు ఇచ్చిన విరాళాల ద్వారా వసూలుచేసేందుకు అన్ని యేర్పాట్లు సాగిపోతున్నాయి. అసెంబ్లీ సభ్యులకు నియోజక వర్గాలవారీ కోటాలువేసే విషయం కూడా ఆలోచనీయమైంది. పార్టీ సమావేశం తిరిగి 16 తేదీ జరిగినపుడు యీ విషయాన్ని అన్ని దృక్కోణములనుండి క్షుణ్ణంగా ఆలోచించి, అంతాకలిసి కట్టుగా కార్యోన్ముఖులు కానున్నారట.

ఇది విరాళాల సేకరణకు సంబంధించిన కథ. ఇక ప్రభుత్వస్థాయిలో జరగవలసిన కృషి, ముఖ్యంగా ధన సేకరణకు సంబంధించిందికూడా మొన్నటి పార్టీ సమావేశంలో చర్చకువచ్చింది. దేశరక్షణకు పన్నులు విధించడానికి పార్టీ విముఖంగా లేకున్నా, కొత్తపన్నులు విధించకుండా, అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడకుండా, వీలైనంత సొమ్మును కేంద్ర నిధి యోగంకోసం వసులుచేయడానికి అను

—కొరవ 7-వ పేజీలో



4, 5, 6, తేదులలో నెల్లూరులో రెక్రూట్‌మెంటు జరిగింది. వేలాది యువకులు మాతృదేశరక్షణదీక్షతో సైనికులుగాచేరుటకు వచ్చారు పురమందిరప్రాంగణంలో తొలినాటిదృశ్యం యిది.

# చైనా ఉపసంహరణ వ్యవహారమంతా మోసమేనా?

## ఖాళీజేసిన ప్రదేశాలలో స్థానికప్రజలపేరుతో తమగొరిల్లాలను నింపుతున్నారా?

గత 30 తేదీ చైనాదేశరక్షణశాఖ ఒక ప్రకటనచేస్తూ, ఆనాటి అర్ధరాత్రినుండి తమ సైన్యాలు నేఫా, లడక్‌లలో 1959 నవంబరు 7 తేదినాటి యదార్థ సరిహద్దు రేఖకు వెనుదిరిగివస్తాయని, అక్కడనుండి నిస్సైన్యీకరణ మండలం వెనుకవరకు 12½ మైళ్ళు యింకా వెనుకకు తరలి వస్తాయనిచెప్పింది.

### సరిహద్దు సమరం: ఈవారం పరిస్థితి

నేఫాలో సెనోరకనుమ, తలుంగ్ జాంగ్, పిరిలా, జంగ్‌కా కనుమవరకు ముందుకు చొచ్చుకొనిపోయిన చైనా సైన్యాలు, యిప్పుడు బొంబిడిలాకు ఉత్తరంగాను; సేలా, సమువే ప్రాంతాలనువదలి సెంగియాంగ్‌కు దానికి ఉత్తరంగా వున్న ప్రదేశంవరకు; వలి, వాలాంగ్, కాటుంగ్ వరకు చేరిన చైనా సైన్యాలు తాదియా కనుమ, గెల్లింగ్, మెచుకా ప్రాంతాలవరకు ఉపసంహరించబడతాయని చైనా రక్షణశాఖ ప్రకటించింది.

లడక్‌లో దిపసాంగ్ లోయప్రాంతంలో నాల్గుస్థావరాలనుండి; గాల్వన్ పుష్కర ప్రదేశంలో రెండుస్థావరాలనుంచి; పరిగాన్‌ప్రాంతంలోని కరేగో, చాంగ్ కనుమనుండి చైనాసైన్యాలు వెనుకకు తరలిపోతాయనికూడ పెకింగ్ ప్రభుత్వ రక్షణశాఖ, తన ప్రకటనలో, వెల్లడిచేసింది.

పైన పేర్కొనబడిన ప్రదేశాల పేర్లన్నీ చైనాభాషలో చెప్పబడినవి. వీటికి ఇండియా పేర్ల (కో ఆర్డినేట్స్)గూడ వున్నవోలేవో స్పష్టంగా తెలియుటంలేదు. ఆ పేర్లుగల ప్రదేశాలు మనదేశపటాలలో లేనేలేవు.

పైప్రకారం చైనాసేనలు వెనుకకు తరలిపోయిన తర్వాతగూడ లడక్‌లో మనవి 43 స్థావరాలున్నా; నేఫాలో తాగ్లా పర్వతశ్రేణులు, ఓంజిమానే, కిబిటూ, వాలాంగ్ (ఈస్థావరాలన్నీ మనవే; అక్టోబరు 20 తేదీ తర్వాత చైనా ఆక్రమించుకున్నవే) చైనా అధీనంలోకి పోతాయని; అంతేకాదు లడక్‌లో చుషూల్, దౌలత్ బేగ్‌ఓల్డీ-యీరెండు కీలకస్థావరాలనుకూడ మనం వదలుకోవల్సి వస్తుందని అభిజ్ఞుల అభిప్రాయం.

చైనాసైన్యాలు ఎక్కడెక్కడ ఉపసంహరింపబడుతున్నవో స్పష్టంగా తెలియడంలేదు. వైదొలగాలి క్కిన మనసైనికుల్ని కొందరిని యీనెల 5 తేది బోమ్‌డిల్లావద్ద స్వాధీనం చేస్తామని పెకింగ్‌చేసిన ప్రకటన దృష్ట్యా, చైనావారు నేఫాలోయింకా సైన్యాలను వుపసంహరించలేదనే భావించవలసి వస్తున్నది. ఏ చైనా ఒక ప్రదేశాన్నుండి సైన్యాలను ఉపసంహరించినా, దానివలన తమకు సైనికంగాగాని మరొకవిధంగాగాని ఏలాంటి నష్టం లేకుండేట్లుయి తనే అవిధంగా చేయాలని చైనావారి ఉద్దేశ్యంగా కనుపిస్తున్నది. చైనావారిసైన్యాల ఉపసంహరణ తంతు అంతా ఏదో మోసపు వ్యవహారంగానే ఉండేట్లున్నది.

వాలాంగ్ పరిసరాలలో చైనాసైన్యాలు కొంతమేర ఖాళీచేస్తున్నట్లు తేజ్‌పూర్‌నుండి వార్తలందుతున్నవి. కాని వారు ఖాళీచేసిన ప్రదేశంలో జనాభానుతీసుకొచ్చివదలిపెట్టి వారంతా స్థానికప్రజలైనట్లు, వారు చైనా

—కొరవ 2 వ పేజీలో

**** నిర్మలవారి ****

1963 సంక్రాంతి శుభ సమయమున

1-12-1962 మొదలు 12-1-1963 వరకు

మా వద్ద స్పెషల్ కాఫీపొడి 200 గ్రాములు కొన్నవారికి

అన్నీ రొక్క బహుమతులే!

మొత్తం ప్రైజులు 20 - మొత్తం రూ. 2666/- లు.

1-వ ప్రైజు రూ. 1000/- లు రొక్కం 3-వ ప్రైజు రూ. 250/- లు రొక్కం

2-వ ప్రైజు రూ. 500/- లు ,, 4-వ ప్రైజు రూ. 116/- లు ,,

మిగతా 16 ప్రైజులు — రూ. 50/- లు వంతున రూ. 800/- లు పంచిపెట్టబడును.

వివరములకు మా కరపత్రము చూడండి.

—నిర్మల కాఫీవర్క్సు — ట్రంకురోడ్డు—నెల్లూరు.

